# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

క్రైస్తవ మాసపత్రిక

## రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

తెలుగు — SATYA VANI

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో మధ్యాహ్నం 2-30 ని॥లకు

ఇంగ్లీషు — THE VOICE OF TRUTH

| | |
|---|---|
| సోమవారము | 9-00 to 9-15 p.m. |
| బుధవారము | 9-30 to 9-45 a.m. |

హిందీ — SATYA SUSAMACHAR

| | |
|---|---|
| మంగళవారము, గురువారము, శుక్రవారము | 9-00 to 9-15 p.m. |
| ఆదివారము | 1-30 to 1-45 p.m. |

తమిళం — SATYA VAZHI

| | |
|---|---|
| మంగళవారము | 5-30 to 5-45 p.m. |
| గురువారము, శుక్రవారము | 6-45 to 7-00 p.m. |

మలయాళం — THE VOICE OF TRUTH

| | |
|---|---|
| మంగళవారము, శుక్రవారము | 3-45 to 4-00 p.m. |

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి. తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులలో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి :

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

**P.O. Box 80, KAKINADA, A.P. 533 001**

Editor : J. C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంచిక 1 | ఆగస్టు 1986 | సంపుటి 7


## సంపాదకీయము

### మానవుని రక్షకుడు యేసుక్రీస్తు

*(Jesus Christ, Man's Saviour)*

అన్నిటికంటె ముఖ్యంగా ప్రజలు క్షమాపణను పొందగోరుదురు. ఈ లోక భక్తిమార్గములన్నియు దీనిని గూర్చే ఉన్నాయి. అయితే పాపమును గూర్చిన అపరాధమువలన అనేకులు వ్యతిరేక మార్గమున పోవుచున్నారు. కొందరు యితరులను గౌరవించడాన్ని, ఆత్మ గౌరవాన్ని కోల్పోతారు. వారి స్థితి దినదినము ఘోరంగా తయారౌతాది. మరి కొందమంది మద్యంలో మునిగిపోయి సమస్యను పరిష్కరించగోరతారు, ఇంకా కొంతమంది మత్తుమందుల కలవాటు పడతారు. కొందరు ఆత్మహత్య చేసికొంటారు.

మానవునికి క్షమాపణ అవుసరం. ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ వయస్సు వచ్చిన ప్రతి వ్యక్తికి క్షమాపణ అవుసరం. ఎందువలనంటే వయసువచ్చిన మానవులందరు పాపులే, వారు తమ పాపములకు లెక్క అప్పజెప్పవలసి యున్నది (రోమా 3:23). అయితే క్షమాపణ పొందుట

ఎట్లు! మానవుని స్వనీతిని బట్టిమాత్రం కాదు (తీతు 3:5). మానవుడు సాటి మానవుని పాపములను క్షమించలేడు, ఎందుకంటే పుణ్యపురుషులనబడే వారుకూడ పాపులే.

మానవుడు రక్షించబడాలంటే అతనికి రక్షకుడవసరం. అయితే ఆ పని చేయడానికి అర్హుడైనవాడెవడు? నిజమే, ఈ లోక రక్షకులమని చెప్పుకొనుచు వచ్చిన మత గురువులు చాలమంది యున్నారు. వారిలో కొందరిని ఈనాడు కూడ ప్రజలు వెంబడించుచున్నారు. ఈ మత గురువులతో యున్న సమస్య యేమంటే మనందరం ఎలా చనిపోతామో అలాగే వాళ్ళందరు చనిపోయారు. తమ్మును తామే రక్షించుకోలేని వారు యితరుల నెట్లు రక్షించగలరు?

మానవుని రక్షించడానికి సమర్థుడైనవాడు ఒకేఒక్క డున్నాడు. ఆయన యేసుక్రీస్తు. యేసుక్రీస్తు కూడ జీవించి మరణించాడు. గాని యితరులవలె గాక నిత్యము జీవించునట్లు ఆయన సమాధినుండి తిరిగి లేచాడు. దీనికి అనేక ఋజువులు నిర్ధారణ లున్నవి. బాప్తిస్మము, ప్రభురాత్రి భోజనము, క్రైస్తవ్యమే దానికి ఋజువులై యున్నవి. సువార్త ప్రభువుయొక్క మరణము, సమాధి, పునరుత్థానముపై ఆధారపడి యున్నది. దానిని గూర్చి అపొ. పౌలు ఇట్లు చెప్పాడు: "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్నయెడల ఆ సువార్తవలననే మీరు రక్షణ పొందువారై యుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను. ఆయన కేఫాకును తరువాత

పండ్రెండుగురికిని కనబడెను. అటు పిమ్మట ఐదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క దినమందే కనబడెను. వీరిలో అనేకులు ఇప్పటి వరకు నిలిచియున్నారు, కొందరు నిద్రించిరి. తరువాత ఆయన యాకోబునకు అటు తరువాత అపొస్తలు లందరికిని కనబడెను. అందరికి కడపట అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను" (1 కొరింథీ 15:1-8). మరల, అపో. కా. 1:9-11 లో ఈలా రికార్డు చేయబడి యున్నది: "ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణ మాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్ళుచుండగా, వారు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి, గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే ఏరీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి. ఆ రీతిగా ప్రభువు పరలోకమందున్న తండ్రియొద్దకు ఆరోహణమై నేటివరకును అక్కడనే యున్నాడు. ఆయన ఒక దినమందు మరల రాబోవుచున్నాడు. అయితే ఈలోగా మానవులను రక్షించునట్లు వారాయన యొద్దకు రావలసినదని విజ్ఞాపన చేయుచున్నాడు. ఆయన తిరిగి వచ్చినవేళ రక్షింపబడాలంటే బహు ఆలస్యమైనదగును. ఏలయనగా ఆ సమయమందు తీర్పు జరుగును.

మానవుడు పాపములో యుండి నిరీక్షణ లేనివాడై యుండెనని తండ్రియైన దేవుడు చూచాడు. అందువలన ఆయన తన ఏకైక కుమారుని ఈ లోకానికి పంపి మానవుడొక రక్షకుని కలిగియుండు నిమిత్తము క్రీస్తు రక్తముద్వారా మానవుడు క్షమించబడు నిమిత్తము ఆయనను సిలువ బలికి అర్పించాడు (యోహా 3:16, 17). నశించినదానిని వెదకి రక్షించడానికి క్రీస్తు వచ్చాడని మనకు చెప్పబడినది (లూకా 19:10).

మానవుని పాపక్షమాపణ నిమిత్తము తన రక్తము చిందింపబడినదని క్రీస్తు చెప్పాడు (మత్త 26:28).

అయితే ఆ బలి దగ్గరకు లేదా రక్తము దరికి ఎట్లు చేరుకొంటాము? ఇంకొకమాటలో మన పాపములు క్షమించబడు నిమిత్తము ఆ రక్తాన్ని ఎట్లు మనకొరకు ఉపయోగపరచుకొంటాము? ఉదాహరణగా, ఒకడు రోగమునుండి ఎట్లు శుద్ధిచేయబడతాడు? మొదటిగా అతడు తనకు రోగమున్నదని గుర్తించాలి. రెండవదిగా తన రోగానికి ఔషధాన్ని ఇయ్యగలిగే వైద్యునియొద్దకు వెళ్లాలి. చివరిగా ఆ వైద్యుడిచ్చిన ఔషధాన్ని వాడాలి. యేసుక్రీస్తు గొప్ప వైద్యుడని లేఖనాలు బోధించుచున్నవి. ఆయన అన్ని రకాల రోగములను బాగుచేయుడమే కాకుండ, పాపములు క్షమించే అధికారాన్ని ఆయన కలిగియున్నాడు (మత్త 4:23, 9:6). అందువలన మనమాయనయందు విశ్వాసముంచి, పాపక్షమాపణార్థము ఆయన ఇచ్చిన సలహాలను పాటించాలి. ప్రభువు పునరుత్థానుడై లేచిన తరువాత, పరమునకెక్కిపోకముందు ఆయన తన శిష్యులకిట్లు చెప్పాడు: "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధించబడును" (మార్కు 16:15, 16). యెరూషలేములో పేతురును మిగిలిన అపొస్తలులును ఒక గొప్ప జనసమూహమునకు సువార్త మొట్టమొదటిగా ప్రకటించినప్పుడు వారిలో మూడువేలమంది యేసే దేవుని కుమారుడని నమ్మి పాప క్షమాపణార్థము మేమేమి చేయవలెనని అడిగారు. అందుకు పేతురు, "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురని" చెప్పాడు (అపొ.కా. 2:38). అతడు "ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి, మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చ

రించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (అపొ.కా. 2:40, 41). "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ.కా. 2:47).

నీవు నేను ఎట్లు రక్షింపబడగలము? మన పాపములెట్లు క్షమించబడ్డాయి? ఒకే ఒక్క మార్గమున్నది. యేసుక్రీస్తు దగ్గరకు వెళ్ళడమే ఆ మార్గము. ఆయన దేవుని కుమారుడని మనము విశ్వసించాలి. "నేను ఆయననని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" యేసు చెప్పాడు (యోహా 8:24). విశ్వాసము లేకుండా మనము దేవుని కిష్టులముగా యుండలేము (హెబ్రీ 11:6). మనము దేవునియందు విశ్వసిస్తే క్రీస్తునందును విశ్వసించాలని క్రీస్తే చెప్పాడు (యోహా 14:1-3) తరువాత, మనం పాపముల విషయమై మారుమనస్సు పొందాలని ఆయన చెప్పాడు. పాపములనుండి వైదొలగని యెడల మనకు క్షమాపణ ఎట్లు లభిస్తాది? మనం మారుమనస్సు పొందకపోతే నశిస్తామని క్రీస్తు చెప్పాడు (లూకా 13:3). అందరు అంతట మారుమనస్సు పొందాలని దేవుడాజ్ఞాపించుచున్నాడని పౌలు చెప్పాడు (అపొ.కా. 17:30). ఎవ్వడు నశింపకూడదని, అందరు మారుమనస్సు పొందాలని దేవుడు కాంక్షించుచున్నాడు (2 పేతురు 3:9). తరువాత క్రీస్తు ఇట్లనుచున్నాడు: "మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యులయెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగనందును" (మత్తయి 10:32, 33). రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకోవాలని పౌలు చెప్పుచున్నాడు (రోమా 10:10). చివరిగా మనము బాప్తిస్మము పొందాలని క్రీస్తు ఆజ్ఞాపించుచున్నాడు. మారుమనస్సు పొందిన

విశ్వాసి పాపక్షమాపణ పొందుటకు బాప్తిస్మము పొందాలని పేతురు చెప్పుచున్నాడు (అపొ. కా. 2:38).

ఒకని పాపములు క్షమించబడాలంటే ప్రభువు కోరుచున్నది యిది. ఆయన సలహాలను పాటించుటకు నీవు యిష్టపడుచున్నావా? అట్లయితే సంతోషమే. నీవు క్షమాపణ పొందగలవు. నీవాయనకు లోబడడానికి ఇష్టపడకపోతే నీవు పాపములోనే జీవిస్తూ యుంటావు, చివరకు నీ పాపములు నిన్ను నాశనం చేస్తాయి. దయచేసి నీకట్లు జరుగనియ్యకు.

---

## అతి ఘోరమైన వ్యాధి

### *(The Most Deadly Disease)*

పాపముకంటె వినాశనకరమైనది మరొకటి లేదు. మానవునికి సంభవించిన రోగములు వ్యాధు లన్నిటికంటె పాపముయొక్క శక్తి ప్రభావములు గొప్పవి. మానవుని నాశనంచేసే శక్తి యుద్ధములు, భూకంపములకంటె పాపమునకు ఎక్కువ.

మానసికంగా పెరిగిన ప్రతివాడు ఏదో ఒకప్పుడు పాపము చేసినవాడే: "ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). యేసు క్రీస్తు తప్ప పాపము లేకుండ ఎవడు జీవించలేదు. పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "ఆలాగైన ఏమందుము? మేము వారికంటె శ్రేష్ఠులమా? తక్కువ వారమా? ఎంతమాత్రము కాదు. యూదులేమి గ్రీసు దేశస్థులేమి అందరును పాపమునకు లోనైయున్నారని యింతకుముందు దోషారోపణ చేసియున్నాము. ఇందునుగూర్చి వ్రాయబడిన దేమనగా, నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" (రోమా 3:9, 10). అందరికంటె బహు కఠినమైన యజమాని పాపము. గనుక నిజ స్వాతంత్ర్యము

క్రీస్తులోనే దొరుకును. యేసు ఇట్లు చెప్పాడు: "పాపముచేయు ప్రతి వాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. దాసుడెల్లప్పుడును ఇంటిలో నివాసము చేయడు; కుమారు డెల్లప్పుడును నివాసము చేయును. కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు" (యోహా 8:34-36).

## పాపమనగా యేమిటి?

పాపమనగా యేమిటి? "ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహా 3:4). మంచిచెడుగుల నియమించు సరిహద్దులను దేవుడేర్పర చాడు. మనమా సరిహద్దులను, లేదా పరిమితులను దాటి ముందుకు వెళ్ళినప్పుడెల్లా దేవుడు మనకై ఏర్పరచిన గురిని కోల్పో తాము. అట్లు చేయడంలో మనం పాపములో పడ్తాము. నేడున్న ప్రజలందరికి క్రీస్తు చట్టమైన సువార్తయే దేవుని చట్టము. ప్రతివాని యొక్క నిత్యగమ్యము (పరలోకమో, నరకమో) అతడా సువార్తను అంగీకరిస్తాడో లేక నిరాకరిస్తాడో, దేవుడేర్పరచిన పరిమితులలో జీవించుట కిష్టపడతాడో లేదో యను దానినిబట్టి నిర్ణయించబడతాది.

పాపము ఎక్కడనుండి వస్తాది? మానవుని హృదయములోనే పాపము ఆరంభిస్తాది. "దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధ సాక్ష్యములు దేవదూషణలు హృదయములోనుండిరా వచ్చును" (మత్త 15:19). గనుక మానవుని ప్రాథమిక సమస్య హృదయ సమస్యయై యున్నది. మానవ హృద యము దేవుని నుండి దూరమైపోవుట వలన కలుగు ప్రతిఫలమే పాపము (మత్తయి 15:7-9). దేవునికి సమీపస్థులమవుట వలన మనము పాపము నకు దూరమవుతాము. మానవుడు తన హృదయాన్ని దేవుని గ్రంథ ముతో మీటించినప్పుడు, అతడు తన జీవితంలో పాపపు స్థావరాన్ని, తన హృదయంలోని చెడుతనాన్ని నాశనం చేయగలుగుతాడు.

పాపము ఘోరమైనది, దాని ప్రతిఫలం మరింత ఘోరమైనది. యేసుప్రభువు దేవుని కుమారుడని విశ్వసించి (యోహా 8 : 24), పాపముల విషయమై మారుమనస్సు పొంది (అపొ. కా. 2 : 38), యేసే ప్రభువని ఒప్పుకొని (రోమా 10 : 9, 10), పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందుట ద్వారా మనము పాపపు ప్రతిఫలం నుండి తప్పించుకోగలము. అందుకు దేవునికి స్తోత్రములు. "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుము" (అపొ.కా.22:16).

—రానీ లోవే

---

## రాజ్యమును మొదట వెదకుడి

(గత సంచిక తరువాయి)

—ప్రభుదాస్ సబ్బతి,
క్రీస్తు సంఘం, ఔరంగాబాద్

### దావీదు సంతానము — క్రీస్తు

రాజ్యమును గూర్చియు, రాజును గూర్చియు ప్రవక్తలద్వారా ఇశ్రాయేలీయులకు చేయబడిన వాగ్దానములు నెరవేర్పులను గూర్చి తెలుసుకొందాము.

**1.** దావీదుకు దేవుడు చేసిన వాగ్దానము : "నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిరమగును. నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును" (2 సమూ 7:16). ఈ ప్రవచనమును పేతురు క్రీస్తుకు అన్వయించాడు : "అతడు ప్రవక్తయై యుండెను గనుక అతని గర్భఫలములోనుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి, క్రీస్తు పాతాళములో విడువబడలేదనియు, అతని శరీరము కుళ్ళిపోలేదనియు దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరు

త్థానమును గూర్చి చెప్పెను...మీరు సిలువవేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశ మంతయు రూఢిగా తెలిసికొనవలెను" (అపొ. 2:30, 31, 36).

2. "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహించబడెను. ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి యని అతనికి పేరు పెట్టబడును. ఇది మొదలు మితిలేకుండ దానికి వృద్ధియు, క్షేమమును కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్యపాలన చేయును. సైన్యములకు అధిపతియగు యెహోవా ఆసక్తి కలిగి దీనిని నెరవేర్చును" (యెషయా 9:6, 7). నెరవేర్పు: "ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును; ఆయన రాజ్యము అంతము లేనిదై యుండునని ఆమెతో చెప్పెను" (లూకా 1:31-33).

3. "నేను దావీదు యింటి తాళపు అధికార భారమును అతని భుజముమీద ఉంచెదను. అతడు తీయగా ఎవడును మూయజాలడు. అతడు మూయగా ఎవడును తీయజాలడు" (యెషయా 22:22). నెరవేర్పు: "దావీదు తాళపుచెవి కలిగి, ఎవడును వేయలేకుండ తీయువాడును, ఎవడును తీయలేకుండ మూయువాడునైన సత్యస్వరూపియగు పరిశుద్ధుడు ..." ఈయన క్రీస్తే యని స్పష్టమే.

4. "యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును. వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును" (యెషయా 11:1). ఈయన క్రీస్తేయని

పౌలు చెబుతున్నాడు: "యెష్షయిలో నుండి వేరు చిగురు, అనగా అన్యజనుల నేలువాడు వచ్చును; ఆయనయందు అన్యజనులు నిరీక్షణ యుంచుదురు" (రోమా 15:12).

పై ప్రవచనములు – నెరవేర్పులనుబట్టి దావీదు సంతతి రాజు, క్రీస్తేయని విపులముగా అర్థమగుచున్నది. క్రీస్తు రాజ్యాన్ని స్థాపించలేక సంఘాన్ని స్థాపించాడు అని బోధించడం దేవునియొక్క సర్వశక్తిని సామర్థ్యాన్ని తృణీకరించడమే. దేవునికి అసాధ్యమైనది లేదు. క్రీస్తు రాజయితే ఆయన నిత్యరాజ్యము ఏది? అది ఎట్టిది? అది ఎప్పుడు స్థాపింపబడింది?

## రాజ్యమును గూర్చిన అపోహలు

ఈనాటి కొందరివలెనే క్రీస్తు ఈ లోకములో బోధిస్తున్న కాలములోకూడ రాజ్యము ఏలాంటిదో, ఎట్టి స్వభావము కలిగియుండునో గ్రహించక కొందరు క్రీస్తు ఒక లౌకిక రాజ్యాన్ని స్థాపిస్తాడని తలంచారు: జెబెదయి కుమారుల తల్లి – "నీ రాజ్యమందు ఈ నా యిద్దరు కుమారులలో ఒకడు నీ కుడివైపునను ఒకడు నీ ఎడమవైపునను కూర్చుండ సెలవిమ్మని" క్రీస్తుతో అన్నది (మత్తయి 20:21). యేసుతో సిలువ వేయబడినవారిలో ఒకడు – "యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునపుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను" (లూకా 23:42). క్రీస్తు పునరుత్థానుడైన తరువాత ఆయన శిష్యులు కూడివచ్చి – "ప్రభువా, ఈ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా?" అని అడిగారు (అపొ 1:6).

వీరందరు ఇశ్రాయేలునకు ఐహిక లేక లౌకిక రాజ్యము అనుగ్రహింపబడునని తలంచారు. గాని " ... దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు" అని క్రీస్తు చెప్పాడు (లూకా 17:20).

## రాజ్యము ఆత్మసంబంధమైనది

"యేసు - నా రాజ్యము ఈ లోక సంబంధమైనదికాదు. నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు. గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను" (యోహాను 18:38). క్రీస్తుయొక్క రాజ్యము ఆత్మీయమైనది.

"అందుకు పిలాతు నీవు రాజువా ? అని ఆయనను అడుగగా, యేసు - నీవన్నట్టు నేను రాజునే ..." అనెను (యోహాను 18:37). "ప్రభువు పేరట వచ్చు రాజు స్తుతింపబడునుగాక ..." (లూకా 19:38). "ఇదిగో నీ రాజు సాత్వికుడై ... వచ్చుచున్నాడు" (మత్తయి 21:5) అని ప్రవక్తల లేఖనములు నెరవేరునట్లు జనసమూహములు మహా శబ్దముతో స్తోత్రము చేసారు. క్రీస్తుయొక్క రాజ్యము లౌకిక సంబంధమైనది కానట్లే, క్రీస్తు లౌకిక సంబంధమైన రాజు కాడు. గను కనే ఒకసారి ప్రజలు ఆయనను, "రాజుగా చేయుటకు వారు వచ్చి తన్ను బలవంతముగా పట్టుకొనబోవుచున్నారని ఎరిగి ఆయన మరల కొండకు ఒంటరిగా వెళ్ళెను" (యోహాను 6:15).

యేసు రాజ్యమును స్థాపించుటకు పరిస్థితులు అనుకూలించక సంఘాన్ని స్థాపించాడు అనే కొందరి బోధలు పై వాక్యాన్నిబట్టి అబద్ధము. అపవాది క్రీస్తును తీసుకొనిపోయి, భూలోక రాజ్యములన్నిటిని ఒక్క నిమిషములో ఆయనకు చూపించి, నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసినయెడల వీటన్నిటిని నీకిచ్చెదనని చెప్పగా - యేసు వానితో - సాతానా పొమ్ము, అని అనలేదా ? (లూకా 4:5, మత్తయి 4:9, 10). లౌకిక రాజ్య స్థాపనకు ఆయన అంగీకరించనట్లు తెలుస్తున్నది. గనుక క్రీస్తుయొక్క రాజ్యము ఆధ్యాత్మిక సంబంధమైనది.

# దానియేలు ప్రవచనము – రాజ్యము

"ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒ రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ( రాజ్యము దానిని పొందినవారికే గాక మరెవరికిని చెందదు; అ ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయు గాని అది యుగ యుగముల వరకు నిలుచును" (దానియేలు 2:44) నెబుకద్నెజరు రాజుకు స్వప్నమందు కన్పించిన బ్రహ్మాండమగు ఒ ప్రతిమను వ్యాఖ్యానిస్తూ దానియేలు రాజ్యమునుగూర్చి ప్రవచించి వాక్య యిది. ఆ ప్రతిమకు చరిత్రనుండి అన్వయించే భావము:

నాలుగు రాజ్యములు :

| | | |
|---|---|---|
| 1. శిరస్సు బంగారము | బబులోను (క్రీ॥పూ॥606-537) | "తమరే ఆ బంగారపు శిరస్సు" (38 వచనము) |
| 2. రొమ్ము, భుజములు-వెండి | మాదీ, పారశీక (క్రీ॥పూ॥536-331) | "తమరి రాజ్యము కంటె తక్కువైన రాజ్యమొకటి లేచును" (39వ) |
| 3. ఉదరము, తొడలు-ఇత్తడి | గ్రీకు (క్రీ॥పూ॥330-146) | "లోకమంత ఏలునట్టి మూడవ రాజ్యమొకటి లేచును" (39వ) |
| 4. మోకాళ్ళు ఇనుము | రోమను (క్రీ॥పూ॥ 146- క్రీ॥శ॥ 476 | "నాల్గవ రాజ్యము ఇనుమువలె బలముగా నుండును" (40వ) |
| పాదములు- ఇనుము+మట్టి | ,, | "ఆ రాజ్యములో భేదములుండును" (41వ) |

చేతి సహాయము లేక తీయబడిన రాయియే దేవుని రాజ్యము. (దానియేలు 2:34, 44). ఆ రాజుల కాలములో అంటే నాల్గవ రాజుల కాలములో, అనగా నాల్గవ రాజ్యమైన రోమను రాజ్య పాలన అంత మొందక మునుపే దేవుని రాజ్యము స్థాపింపబడవలెను. అది ఆధ్యాత్మిక రాజ్యము.

## రాజ్యమునుగూర్చి క్రీస్తు బోధలు

దానియేలు భావమును బట్టి పరలోక రాజ్యము రోమనుల పరిపాలనలోనే స్థాపింపబడవలసి యుండెను. క్రీస్తు ఈ లోకములో రోమనుల పాలనలోనే జీవించెను.

1. "పరలోక రాజ్యము సమీపించియున్నది, మారుమనస్సు పొందుడి" యని బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు (మత్తయి 3:2).
2. "పరలోక రాజ్యము సమీపించి యున్నది, మారుమనస్సు పొందుడి" యని క్రీస్తు బోధించాడు (మత్తయి 4:17).
3. "కాలము సంపూర్ణమై యున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది, మారుమనస్సు పొందుడి" (మార్కు 1:15).
4. "నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది" (మత్తయి 12:28).
5. "ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది" (లూకా 17:21).
6. "నా కాలము సమీపమై యున్నది" (మత్తయి 26:18), "కాలము వచ్చుచున్నది, అది ఇప్పుడును వచ్చేయున్నది" (యోహాను 4:23).
7. పరలోక రాజ్యమును గూర్చి క్రీస్తు ఉపమానరీతిలో విస్తారముగా బోధించాడు: గోధుమలు-గురుగులు (మత్తయి

(13 : 24-30), ఆవగింజ (13 : 31, 32), పులిసిన పిండి (మత్తయి 13:33), పొలములోని ధనము (మత్తయి 13 : 44), ముత్యము (మత్తయి 13:45,46), చేపల వల (మత్తయి 13:47-49), చిన్న పిల్లలు (మత్తయి 19:14), ద్రాక్షతోట యజమాని (మత్తయి 20:1-16), పెండ్లి విందు (మత్తయి 22:1-13).

8. క్రీస్తు పునరుత్థానుడైన తరువాత నలువది దినముల వరకు శిష్యులకు అగపడుచు "దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించెను" (అపొ. 1:3).

## రాజ్యస్థాపనకు — అనువైన కాలము

"అందుకాయన - మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారు అని అడిగెను. అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు - సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలుపరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును; పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను" (మత్తయి 16 : 16-19).

"క్రీస్తు దేవుని కుమారుడు" అనే వాస్తవముపై లేక బండపై సంఘము కట్టబడాలి. క్రీస్తు దేవుని కుమారుడు అని ఎపుడు రుజువు చేయబడింది? "మృతులలో నుండి పునరుత్థానుడైనందున ... దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా 1 : 7). పాతాళలోక ద్వారాలు (హేడీస్) ఆయన పునరుత్థానుడు కాకుండ నిరోధించలేకపోయాయి. మరొక మాటలో, సంఘము స్థాపింపబడక ముందు క్రీస్తు మృత్యుంజయుడు కావాలి. ఆయన పునరుత్థానుడు కాకుండా పాతాళము అడ్డగించలేదు.

మృతుల నుండి పునరుత్థానుడగుటవలన క్రీస్తు సాతానుని సంపూర్ణముగా జయించాడు. "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను (రాజుగాను) క్రీస్తుగాను (అభిషిక్తునిగాను) నియమించెను" (అపొ 2:36). "పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" (మత్తయి 28 : 18) అని క్రీస్తు అన్నాడు. క్రీస్తుకు సర్వాధికారము ఇయ్యబడితే, ఆయన తన రాజ్యాన్ని స్థాపించటానికి ఇంకేమి ఆటంకము? ఈ సర్వాధికారియైన క్రీస్తు తన ఆధ్యాత్మిక రాజ్యాన్ని స్థాపించుటకు అదే, "పరిపూర్ణ సమయం" (గలతి 4:4; అపొ. 3 : 21; మార్కు 1 : 15), అనుకూల సమయం.

( మిగతా వచ్చే సంచికలో )

---

## రెవరెండు మరియు ఫాదర్
## (*Reverend and Father*)

క్రైస్తవ మతనాయకులలో కొందరు రెవరెండ్, రైట్ రెవరెండ్ మరియు ఫాదర్ అనే బిరుదులు తగిలించుకొంటారు. ఈ యాచారము బైబిలు బోధతో సరితూగుచున్నదా?

రెవరెండ్ అనే మాట ఇంగ్లీషు (KJV) బైబిలులో ఒకే ఒక్కసారి కనబడ్తాది. కీర్తనల గ్రంథకర్త, "ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింపతగినది" (Holy and Reverend is His Name) అని చెబుతు దేవుని మహిమ పస్చుచున్నాడు (కీర్తన 111:9). రెవరెండ్ అను ఇంగ్లీషుపదానికి దేవుడు గౌరవింపదగినవాడు, భయభక్తులను కోరదగినవాడు, పూజింపదగినవాడని యర్థము. ఒక మానవమాత్రుని బిరుదు వలె రెవరెండ్ అనే పదము బైబిలులో ఎన్నడు వినియోగింపబడలేదు.

శాస్త్రిలు పరిసయ్యులు మత బిరుదుల కొరకు ప్రాకులాడేవారు. వారిని క్రీస్తు ఖండించాడు : "వారు సంతవీధులలో వందనములను మను

శిష్యుల చేత బోధకులని (రబ్బీ) పిలువబడుటయు కోరుదురు. మీరైతే బోధకు (రబ్బీ)లని పిలువబడవద్దు. ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు" అని ఆయన హెచ్చరించాడు (మత్త 23:7, 8). నిజంగా క్రైస్తవులయినవారు మిగతా వారితో సహోదరులు, సహోదరీలుగ సమానస్థాయిలో యుంటారు. ఒక క్రైస్తవుని కంటె తన్ను తాను హెచ్చించుకొనే బిరుదును మరొక క్రైస్తవుడు ఆశించకూడదు. క్రైస్తవుడను పేరు ధరించుటయే ఘనతగా ఎంచుకోవాలి.

ఫాదర్ అను మతబిరుదును వాడుట కూడ యేసుప్రభువు ఖండించాడు. "మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరుపెట్టవద్దు. ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోకమందున్నాడు" అని ఆయన చెప్పాడు (మత్త 23:9). పోప్ అను పదము లాటిన్ గ్రీకుభాషలలో నుండి వచ్చినది. Papa అనగా తండ్రి యను భావము. గనుక Pope, మరియు Holy Father అను మత బిరుదులను మానవుడు ధరించుటను క్రీస్తు మత్తయి 23 : 9లో నిషేధించి యున్నాడు.

తమ గొప్పకొరకు అపొస్తలులు ఎన్నడు అట్టి బిరుదుల నుపయోగించలేదు. వారు సూక్ష్మంగా పేతురు, పౌలు, యోహానులని పిలువబడిరి; అంటే. వ్యక్తిగత ఘనతను వారు నిరాకరించారు సరిగదా క్రీస్తును వారు ఘనపరచారు. "మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువ యందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక" (గలతీ 6:14).

ఈ అంశముపై యోబు యొక్క తలంపులు క్రొత్త నిబంధన బోధతో పరిపూర్ణంగా ఐక్యత కలిగియున్నవి: "నేను ఎవరికిని ముఖ స్తుతికై బిరుదులు పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేతకాదు. అట్లు చేసిన యెడల నన్ను సృజించినవాడు నన్ను శీఘ్రముగా నిర్మూలము చేయును" (యోబు 32 : 21; 22).

— కోయస్ ఫైదా

నేనేల క్రీస్తు సంఘ సభ్యుడనై తిని-13

# మానవుడు విశ్వాసము వలన మాత్రమే గాక విశ్వాసము వలన రక్షింపబడునని అది బోధించుచున్నది

## I విశ్వాసము యొక్క అవశ్యకత

బైబిలు ఆదినుండి అంతమువరకు విశ్వాసముయొక్క అత్యావశ్యకతను గూర్చి వక్కాణించుచున్నది. మానవుని రక్షణకు అది అత్యవుసరం. రక్షణకొరకు విశ్వాసమును ఒక షరతుగా నిరాకరించడం బైబిలునే నిరాకరించడమవుతాది; ఏలయనగా :

1. మానవుని హృదయం విశ్వాసమువలన పవిత్ర పరచబడతాది (అపొ. కా. 15 : 9).
2. మానవుడు విశ్వాసమూలమున నీతిమంతుడని తీర్చబడును (రోమా 5 : 1).
3. రక్షింపబడుటకు విశ్వాసము అవుసరము (అపొ. కా. 16:31; మార్కు 16 : 16).
4. మనము "వెలిచూపువలన గాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము" (2 కొరింథీ 5 : 7). ఈ జీవితములో మనము విశ్వాసమువలన నడుచుకొందుము గాని పరలోకంలో కనుదృష్టివలన నడుచుకొందుము. ఇప్పుడు అదృశ్యమైన వాటిని అప్పుడు మనం చూస్తాము (2 కొరింథీ 4:16-18; 5:6-8).
5. క్రైస్తవ జీవితము విశ్వాసమువలన కొనసాగును (గలతీ 2:20).
6. "విశ్వాసము లేకుండ దేవునికిష్టుడై యుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6).
7. "విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము" (రోమా 14:23). క్రైస్తవ జీవితంలో విధేయత చూపు ప్రతిక్రియ, పరిచర్య అంతా విశ్వాసముపై ఆధారపడియున్నది. భక్తిమార్గములో

నీ యభిప్రాయములనుబట్టి నడుచుకొంటే అది దేవునికి అంగీకారము కాదు. దానిలో విశ్వాసముండాలి, లేదా ఆ పని తప్పు.

## II విశ్వాసము మాత్రమే యను సిద్ధాంతము బైబిలుకు వ్యతిరేకమైనది

పైన చెప్పబడిన సంగతులు దేవుని సంకల్పములో విశ్వాసము ఎంత ప్రాముఖ్యమో తెలియజేయుచున్నవి. విశ్వాసమువలన మాత్రమే నీతిమంతులముగా తీర్చబడుదుమని నిరూపించడానికి ప్రియ క్రైస్తవ మానవులు 'మాత్రమే' యను పదాన్ని పై వాక్య భాగాలకు కలిపారు. ఈ పొరపాటు చాల వ్యాప్తి చెందియున్నది; అనేక సంఘములవారు దాన్ని బోధించుటవలన అనేకులు మంచివారైనను తప్పుదారిని పట్టించబడ్డారు. విశ్వాసముయొక్క ప్రాముఖ్యత ఎంతో దాన్ని నేను బాగుగా ఎరుగుదును. గాని విశ్వాసమునుగూర్చి చెప్పు లేఖనములకు, విశ్వాసమువలన మాత్రమే నీతిమంతులుగా తీర్చబడుదుమని బోధించుచున్నవని భావార్థము చెబితే విపులముగా యున్న యితర లేఖనములను కచ్చితంగా వ్యతిరేకించుటయే.

ఉదాహరణకు :

1. క్రియలులేని విశ్వాసము మృతమని యాకోబు చెప్పుచున్నాడు: "అలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును" (యాకోబు 2 : 17).

2. విశ్వాసము మాత్రమే యను సిద్ధాంతము సత్యమైతే, అది దయ్యములను రక్షించును, ఏలయనగా "దయ్యములును నమ్మి వణకుచున్నవి" (యాకో 2 : 19).

3. 'విశ్వాసమూలమున మాత్రము' అనే మాటలు క్రొత్త నిబంధనలో చెప్పబడినవి గాని దానివలన నీతిమంతులుగా తీర్చబడుదురని గాక, దానికి వ్యతిరేకంగా అది బోధించుచున్నది : "మనుష్యుడు

విశ్వాసమూలమున మాత్రముగాక క్రియలమూలముననను నీతిమంతుడని యెంచబడును" (యాకోబు 2 : 24). విశ్వాసమువలన మాత్రమే కాదు. విశ్వాసమువలన మాత్రమే నీతిమంతులుగా తీర్చబడుదుమని బోధించు ప్రతివాడు లేఖనములకు హాని కలిగించుటయే గాక యాకోబు యొక్క దివ్య ప్రేరణ వర్తమానాన్ని నిరాకరించుచున్నాడు.

4. ఈ యాలోచనను యాకోబు క్రియలులేని విశ్వాసము ఒక శవమువలె చచ్చినట్టిదని వర్ణించుచున్నాడు: "ప్రాణములేని శరీర మేలాగు మృతమో ఆలాగే క్రియలులేని విశ్వాసము మృతము" (యాకో 2 : 26). విశ్వాసమువలన మాత్రమే రక్షణయను సిద్ధాంతాన్ని బోధించువాడు, మృతుడైన మానవునివలె మృతమైన సిద్ధాంతాన్ని బోధించుచున్నాడు. యాకోబుయొక్క మాటలే ఈ సిద్ధాంతాన్ని ప్రకటించువారిని నిరంతరము సద్దుమణిగించాలి.

5. అధికారులలో అనేకులు విశ్వసించిరి, గాని వారు రక్షింపబడలేదు: "అయినను అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయబడుదుమేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" (యోహాను 12:42, 43). వారు క్రీస్తును నిరాకరించారు. వారి నాశనం కచ్చితం: "మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును" (మత్తయి 10:33). ఈ యధికారులు విశ్వసించారు, అయినను వారు రక్షింపబడలేదు. వారు మన ప్రభువును నిరాకరించారు, ఏలయనగా ఆయన ఘనతకంటె వారు మరొక దానిని ప్రేమించారు. ఈ లోక జనసమూహములలో అనేకులు ఇట్టి పరిస్థితిలో యున్నారు. వారు విశ్వసిస్తారు, గాని ఆయనకు విధేయత చూపుటకంటె శరీర కార్యములను ఎక్కువ ప్రేమిస్తారు.

## III విధేయత చూపు విశ్వాసము రక్షించును

మానవుడు విశ్వాసమువలన రక్షింపబడును: "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురు". కాని మానవుడు విశ్వాసమువలన ఎప్పుడు రక్షింపబడును? అతడు విశ్వసించిన ఘడియ లోనేనా? లేక అతని విశ్వాసము విధేయత చూపినప్పుడా? మనం చూద్దాము :

1. విశ్వాసమువలన యెరికో గోడలు కూలెను — ప్రజలు నమ్మిన క్షణంలోనేకాదు, గాని దేవుడిచ్చిన షరతులకు వారు లోబడినప్పుడవి కూలెను: "విశ్వాసమునుబట్టి యేడు దినములవరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను" (హెబ్రీ 11:30). "విశ్వాసమువలన మాత్రమే" యను సిద్ధాంతాన్ని ప్రకటించే వారక్కడుండి, "మీరేమి చేయనక్కర లేదు; కేవలం నమ్మి అక్కడ కూర్చొని ఆగోడలు కూలేవరకు కనిపెట్టండి" అని ఆ ప్రజలకు చెప్పి అవిధేయతకు నడిపించియుంటే అవి కూలియుండునా? లేదు! అది దేవుని యందు విశ్వాసము కానేరదు. దేవుడు చెప్పినదానిని నమ్మటం విశ్వాసం. వారు నిర్వర్తింపవలసిన షరతులను ఆయన వారికిచ్చాడు (యెహోషువ 6). దేవుడు నిర్దేశించిన దానిని గాక వేరొక దానిని జరిగించియుంటే అది విశ్వాస లేమియొక్క గొప్ప రుజువు. యిది వారి విశ్వాసమునకొక పరీక్ష. వారు విశ్వసించారు మరియు యెరికో గోడలు విశ్వాసమువలన కూలాయి. కాని ఎప్పుడు? వారు యేడు దినముల వరకు ప్రదక్షిణము చేసిన తకువాత. మనుష్యుడు ఈ విశ్వాసాన్ని 'ప్రదక్షిణ మతం' అని యనవచ్చు, లేదా ఇంకేమైనా యనవచ్చును; కాని విశ్వాసమునకు విధే:యత చూపేవరకు ఆ గోడలు విశ్వాసమువలన కూలలేదు.

2. విశ్వాసమువలన నోవహు, అతని యింటివారు రక్షింపబడిరి (హెబ్రీ 11:7). అయితే ఎప్పుడు? అదీ ఇప్పుడు ప్రశ్న. నేటి అనేక

బోధకుల తత్వాన్ని నోవహు కలిగియుంటే, "విశ్వాసము ఒక్కటి మాత్రమే రక్షించును. ఓడ నిర్మించవలసిన అవుసరం యేమీ లేదు. నేను దాన్ని నిర్మిస్తే దేవుడు నన్ను రక్షించలేడన్నట్లు అగుపడును" అని చెప్పియుందురు. అప్పుడు వారంతా నాశనమైయుందురు. దేవుడేమి చేయగలడనేది కాదు గాని దేవుడేమి చేయుననేది ప్రశ్న. రక్షింపబడాలంటే యేమి చేయాలో దేవుడు నోవహుకు చెప్పాడు. "విశ్వాసము వలన నోవహు...తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధము చేసెను". అతడు విశ్వాసమువలన రక్షింపబడెను. కాని ఎప్పుడు? విశ్వాసము విధేయత చూపినప్పుడు.

3. సంఖ్యాకాండము 21వ అధ్యాయములో ఇశ్రాయేలీయులు శాపకరములైన సర్పములచే కరువబడుట మనం చూస్తాము. ఇశ్రాయేలీయులలో అనేకులు చనిపోయిరి. మోషే ప్రజలకొరకు దేవుని ప్రార్థించాడు. దానినుండి తప్పించుకొనే దైవ మార్గము విశ్వాసముపై ఆధారపడి యుండెను: "నీవు శాపకరమైన సర్పమువంటి ప్రతిమను చేయించి స్తంభముమీద పెట్టుము; అప్పుడు కరవబడిన ప్రతివాడును దానివైపు చూచి బ్రదుకును" (సంఖ్యా 21:8). రక్షణ మాటలు చెప్పబడ్డాయి. చనిపోయేవారు రక్షింపబడవచ్చును. విశ్వాసము వలన మాత్రమేనా? కాదు! షరతులకు లోబడుటద్వారా. విశ్వాసము విధేయత చూపినప్పుడు వారు రక్షింపబడ్డారు. ఈనాటి మత బోధకులు అక్కడ ఉండియుంటే, "నమ్మండి అంతే చాలును, మీరు రక్షింపబడతారు. మీరు యిత్తడి సర్పమును చూడనవుసరం లేదు. అది సర్ప మతము, సర్ప రక్షణ యని" బోధించియుందురు. 'కేవలం నమ్మండి, మీరు రక్షింపబడతారు. మీరు బాప్తిస్మము పొందనవుసరం లేదు. అది నీటి మతము, నీటి రక్షణ" యని వారిప్పుడు చెబుతున్నారు గనుక అప్పుడు వారట్లు తప్పక చెప్పియుండే వారు. ఇత్తడి సర్పమును చూస్తే అది సర్పమతము కాదు; అది

విశ్వాసమువలన రక్షణ. విశ్వాసమువలన రక్షణను గూర్చిన వివా
దేమీ లేదు. ప్రశ్న యేమంటే, "విశ్వాసమునుబట్టి ఒకడు రక్షి
బడే దెప్పుడు ?" దేవుని వరతులకు విశ్వాసము లోబడినప్పుడు !

## IV అనేక కారణములవలన నీతిమంతులముగా తీర్చబడుదుము

అనేక కారణములవలన నీతిమంతులముగా తీర్చబడుదుము
క్రొత్తనిబంధన బోధించుచున్నది. ఆయా కారణాలనిస్తూ వా
పట్టికను ఈ దిగువ పొందుపరచుదాం :

1. "ఆయన కృపచేతనే...ఉచితముగా నీతిమంతులని తీర్చ
బడుచున్నారు" (రోమా 3:24). దేవుని కృప ప్రోత్సాహ కారణం.

2. "విశ్వసించు ప్రతివాడును ఈయనవలననే (క్రీస్తు వలనే
నీతిమంతుడుగా తీర్చబడును" (అపొ. కా. 13:39). క్రీస్తు సంసిద్ధుడై
రక్షకుడు.

3. "ఆయన రక్తమువలన నీతిమంతులముగా తీర్చబడుదుము"
(రోమా 5:9). క్రీస్తు రక్తము నీతిని తెచ్చే కారణం.

4. "ప్రభువైన యేసుక్రీస్తు నామమున...నీతిమంతులుగా
తీర్చబడితిరి" (1 కొరింథీ 6:11). ప్రభువు నామము లేక అధికారం
తక్షణ కారణం.

5. "విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడి ..."
(రోమా 5:1). మానవ విశ్వాసము మానవుని ప్రాథమిక కారణం.

6. క్రియల మూలముననూ మానవుడు నీతిమంతుడుగా తీర్చ
బడును (యాకోబు 2 : 24). మానవుని క్రియలు క్రియాజనక
కారణం.

ఈ వాస్తవములను మరింత విపులపరచుటకుగాను ఒక ఉదా
హరణ చూచుకొందాము. నదిలో మునిగిపోవుచున్న వాని కేశలను

కాయన వినును. అతనిపై కేవలం కృప గలిగి, జాలిగలిగి రక్షించ
నికి ఆయన తన కుమారుని పంపును. ఆ కుమారుడు నశించుచున్న
నికొరకు తాడు విసిరి రక్షింపబడు నిమిత్తం దాన్ని పట్టుకోమంటాడు.
మునిగిపోవుచున్న వాడా తాడు పట్టుకొని రక్షింపబడతాడు. అతని
కలు విని రక్షించు నిమిత్తం తండ్రి తన కుమారుని పంపడం ప్రోత్సాహ
రణం, కుమారుడైతే రక్షించుటలో సంసిద్ధుడైయున్న కారణం,
తాడును విసరడం రక్షణ తెచ్చే కారణం, ఆ తాడు తక్షణమే
యున్న కారణం, ఒడ్డుమీదయున్న వానియందు, తాడు
సందు మునిగిపోవుచున్న వాడు విశ్వాసముంచడం మానవ క్రియాజనక
రణం. అట్లు పాపములో నశించిన వారు కృపవలన, క్రీస్తుద్వారా,
క్తముద్వారా, క్రీస్తు నామము లేక అధికారమూలమున, విశ్వాస
మునుబట్టి, క్రియల మూలమున రక్షించబడుచున్నారు. మిగతా
న్నింటినీ వదిలేసి విశ్వాస కారణమువలననే పాపి రక్షించబడునని
నవుడు తలంచునప్పుడు, అతడు పెడత్రోవ పట్టించబడ్డాడు. రక్షణ
కల్పములో విశ్వాసము ఒక భాగమైయున్నది, గాని అంతా
కొక్కటే కాదు. మానవుని రక్షణలో ప్రతి భాగము దాని
నములో అత్యవుసరమై యున్నది.

---

## నీనెవె హెచ్చరిక

### *(The Warning of Nineveh)*

"నీనెవె వారు యోనా ప్రకటన విని మారుమనస్సు పొందిరి
క విమర్శ సమయమున నీనెవె వారు ఈ తరము వారితో నిలువ
వారిమీద నేరస్థాపన చేతురు. ఇదిగో యోనా కంటె గొప్ప
డు ఇక్కడ ఉన్నాడు" అని యేసు ప్రభువు హెచ్చరించాడు
త 12 : 41).

యేసు ప్రభువు 'దయ్యములకు అధిపతియైన బయెల్జెబూలు
నే దయ్యములను వెళ్లగొట్టుచున్నాడని' పరిసయ్యులు ఆయనను

నిందింపజూచారు (మత్త 12:24). ఇది సర్వాధికారియైన దేవు కుమారునికి అవమానము. నీనెవె పట్టణస్థుల ఘోర దుష్టత్వము ఖండించుచు వారికి బోధించడానికి యోనా నీనెవె వెళ్లాడు. అత బోధవలన ఆ పట్టణస్థులు మారుమనస్సు నొందారు. మనకు తెలి నంత మట్టుకు దేవుని వర్తమానాన్ని బోధించడం తప్ప యోనా వేరొక శక్తిని దేనిని వినియోగించలేదు. ఆ వర్తమానంలో శక్తి యున్నది.

యోనా కంటె గొప్పవాడగు క్రీస్తు దేవుని రాజ్యమును బోధిస్తూ వచ్చాడు; ఆయన రోగులను బాగుచేసాడు, దయ్యములను వెళ్లగొట్టాడు. కాని యూదులు ఆయనను నమ్మలేదు. ఆయన నుండి వారొక సూచన క్రియను అడిగారు. ఆయన చేసిన మహాత్కా ర్యముల ద్వారా ఆయన శక్తిని వారు చూడగలిగారు, అయినను ఆయనను శంకించారు. అయితే నిర్వివాదమైన సూచక క్రియ ఒకటి యున్నది. దానినే క్రీస్తు వినియోగించాడు: "యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగిలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్లు భూగర్భములో ఉండును" (మత్త 12:40). ఈ ప్రవచనాన్ని యూదులు ప్రశ్నించలేదు. గాని క్రీస్తు సమాధిలో ఉంచబడినప్పుడు, ఆయన శరీరము దొంగిలించబడకుండ లేక పారిపోకుండ రోమీయులు ఆ సమాధికి ముద్రవేసి భద్రము చేసారు. యేసు శత్రువులు ఎన్ని జాగ్రత్తలు తీసికొన్నా, చెప్పిన రీతిగనే ఆయన సజీవుడై తిరిగి లేచాడు. జ్ఞానియైన వానికిది నిజంగా ఒక ఘనకార్యమే.

మన తరమువారికి యోనాను గూర్చిన సూచక క్రియయే కాదుగాని క్రొత్త నిబంధన ఉపదేశములు కూడా ఉన్నవి. క్రీస్తు దేవుని కుమారుడని, ఆయన రాజ్యము ఇప్పుడున్నదని మనము శంకించనవుసరం లేదు. దుష్టతరము వారియెడల దేవుని ప్రేమను

నమ్మకమైన ఉపదేశకులు బోధిస్తూనే యున్నారు. అపరాధములో యున్న వారందరికి నాశనము ప్రాప్తిస్తాదని వారు హెచ్చరిక చేయుచునే యున్నారు. "సువార్త ప్రకటన యను వెర్రితనముచేత నమ్ము వారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను. యూదులు సూచకక్రియలు చేయుమని అడుగుచున్నారు, గ్రీసు దేశస్థులు జ్ఞానము వెదకుచున్నారు. అయితే మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము" (I కొరింథి 1:21-23). మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరు అలాగే నశిస్తారు (లూకా 13:3). నీనెవె వారు మన తరమువారితో నిలబడి మనమీద నేరస్థాపన చేయుదురా? మీరు చదివిన ఈ సంగతులను దయచేసి తీవ్రముగా ఆలోచించండి.

— రోబర్ట్ M. వాలర్.

## క్రీస్తు సంఘ విశిష్టత

1. సంఘముయొక్క విలువ అమూల్యమైనది. అపొ.కా.20:28
2. సంఘముయొక్క వయస్సు అతి పురాతనమైనది. ఎఫెసీ 1:4-7
3. సంఘముయొక్క పునాది అగాధమంతలోతైనది. I కొరింథీ 3:11
4. సంఘముయొక్క వస్తు సముదాయం అతి శ్రేష్టమైనది. యూదా : 20
5. సంఘముయొక్క ఉనికి మహోన్నతమైనది. ఎఫెసీ 2:6, 7
6. సంఘముయొక్క హక్కుదారుడు అతిశ్రేష్టుడు. హెబ్రీ 1, 2 అధ్యా.
7. సంఘముయొక్క నిర్మాణికుడు బహుజ్ఞాని. మత్తయి 16:18
8. సంఘముయొక్క రక్షణ బహుభద్రమైనది. ఎఫెసీ 5:23
9. సంఘముయొక్క శిరస్సు మహాబలవంతుడు. కొలస్స 1:18
10. సంఘముయొక్క ప్రధాన యాజకుడు బహుదయార్ద్రహృదయుడు. హెబ్రీ 4:14
11. సంఘముయొక్క ఆరాధన అతి పరిశుద్ధమైనది. యోహాను 4:24
12. సంఘముయొక్క స్తుతులు అతి మధురమైనవి. I కొరింథి 14:15

13. సంఘముయొక్క ఐక్యత బహు బలమైనది. ఎఫెసీ 4:4-6

14. సంఘముయొక్క కృషి అతి గంభీరమైనది. మత్తయి 28:19,20

15. సంఘముయొక్క సేవ బహు ప్రీతికరమైనది. హెబ్రీ 12:28 13:15, 1

16. సంఘముయొక్క శీలము బహు పవిత్రమైనది. ఎఫెసీ 5:27

17. సంఘముయొక్క భవిష్యత్తు నిత్యమైనది. ప్రకటన 21:1-3

క్రీస్తు స్థాపించిన సంఘముయొక్క ఔన్నత్యాన్ని గ్రహించి, మానవకల్పిత శాఖలను వీడి, యేసే దేవుని కుమారుడని నమ్మి, మారుమనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందండి (యోహాను 8:24; అపొ.కా. 2:38). క్రీస్తు సంఘంలో మానవులతో కాదు, క్రీస్తుచే చేర్చబడి ఆనందించండి (అపొ.కా. 2:47).

—దేవరపల్లి అబ్రాహాము, క్రీస్తు సంఘం, నడిపూడి.

---

Regd. No. H/KD—45/KD.H.O.

From
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

No.

To.

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.